

# గుడిసెల వెంకటస్వామి, పివి రావు వర్ధంతి వేడుకలు

గంభీరావుపేట డిసెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట లో శుక్రవారం రోజు దోసల చంద్రం ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి రావు 18వ వర్ధంతి గుడిసెల వెంకటస్వామి (కాక) 9 వ వర్ధంతి సందర్భంగా వారికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. దోసల చంద్రం మాట్లాడుతూనాడు వర్గీకరణ వ్యతిరేకంగా మాలల కోసం నిరంతరం పోరాడి సుదీర్ఘం పోరాడి ఢిల్లీలో మాల హక్కుల కోసం గలమెత్తి మాట్లాడి ఏదైతే వర్గీకరణకై రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పుకు ఏకైక వ్యక్తి ఈ దేశంలో ఎవరైనా ఉన్నారంటే స్వర్గీయ పివి రావు అని తెలియజేశారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ అమలుచేసి దళితుల మధ్య చిచ్చు పెట్టి కేవలంఓటు బ్యాంకు రాజకీయాల కోసం మాలలను మాదిగలను వేరువేరుగా రాజకీయ ఉద్దేశాలతో ఆనాడు ఉన్న రాష్ట్ర ప్రభుత్వం చేయడం జరిగిందని సుప్రీంకోర్టు బెంచి వర్గీకరణ చెల్లదని తీర్పు ఇవ్వడం జరిగిందని పివి రావు జాతి కోసం తన కుటుంబాన్ని పక్కనపెట్టి జాతి కోసం నిరంతరం కృషి చేసినటువంటి పీవీ రావుని ఒక మాల మహానాడు ఈరోజు గుర్తెరిగి కార్యక్రమాలు నిర్వహిస్తుందని అని అన్నారు. తెలంగాణ ఉద్యమ పోరాటాల్లో కీలక పాత్ర పోషించిన కాగా పేదలు కార్మిక పోరాటాల్లో వెంకటస్వామి చివరి రోజుల్లో అనారోగ్యంతో బాధపడుతూనే చాలా జీవిత అనుభవాలను గుర్తు చేసుకున్నారు రచయిత పి చందు సహకారంతో ఆత్మకథ రూపంలో విడుదలైన గ్రంథం,, మేరా సఫర్,, చారిత్రాత్మక పరిస్థితులను ఆవిష్కరిస్తుంది . 1969 పోరాటంలో ఉద్యమకారులకు అండగా నిలిచి ముషీరాబాద్ జైలు దగ్గర తూట దెబ్బ తిన్నారని గుర్తు చేశారు . కార్యక్రమంలో మాలల ఐక్యవేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ జిల్లా కార్యదర్శిలు దోసల ఉపేంద్ర దోసల ప్రేమ్ మండల నాయకులు ఏడ పోయిన ప్రభాకర్ నాందేడి అనిల్ కుమార్ గాదం రాములు బండ రవి లక్కం నాంపల్లి దుబాసి సతీష్ తుమ్మల శంకర్ కడారి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు




భీమదేవరపల్లివాయిస్ టుడే డిసెంబర్ 22 : గ్రేటర్ వరంగల్ పరిధిలోని శ్రీనివాస రామానుజన్ పాఠశాలలో ప్రముఖ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 136 వ జన్మదిన వేడుకలు, పాఠశాల 19 వ వార్షికోత్సవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నిట్ ప్రొఫెసర్ రమణమూర్తి పాల్గొన్నారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, భారతీయ మేధా సంపన్నుల వేడుకలను పాఠశాలలు నిర్వహించడం దేశానికే గర్వకారణమని మరియు విద్యార్థులు ప్రముఖ గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ ను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న కే వి ప్రదీప్ ప్రముఖ సినిమా దర్శకుడు మోటివేషన్ స్పీకర్ మాట్లాడుతూ, వజ్రం కంటే విలువైనది విద్యార్థుల ప్రవర్తన అని ఉపాధ్యాయులు అవజ్రాలను సాన పట్టడంతో వారి విలువ పెరుగుతుందని అన్నారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న శ్రీ బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఏఐసీసీ మెంబర్ మాట్లాడుతూ, విద్యార్థులు విజ్ఞానం పొందడంతో పాటు సత్ ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. అధినేత ముచ్చ రాజిరెడ్డి పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మాట్లాడుతూ, విద్యార్థులను సమగ్ర వ్యక్తిత్వ వికాసం గల పౌరులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల మేనేజ్మెంట్ ని అభినందించారు. ఈ సమావేశం పాఠశాల కరస్పాండంట్ అరుణ రాజిరెడ్డి అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో తమ పట్ల విశ్వసం గల విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేసి విద్యా, సాంస్కృతిక, క్రీడారంగాలలో రాణించిన విద్యార్థులను అభినందించారు. ఈవేడుకలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు విద్యావేత్తలు పాల్గొన్నారు.



# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

అశ్వాపురం, డిసెంబర్ 22: (వాయిస్ టుడే) భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య , ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంటు సమావేశాలు నడుస్తున్న సమయంలో కొంతమంది ఆగంతకులు పార్లమెంటులో చొరబడిన సందర్భంగా పార్లమెంట్ లో బందోబస్తును ప్రశ్నించినందుకు గాను ఇండియా కూటమికి చెందిన 145 మంది పార్లమెంటు సభ్యులను సస్పెండ్ చేయడం హేయమైన చర్య అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులను సస్పెండ్ చేయడం వల్ల తగిన మూల్యం చెల్లించుకున్నారని, అదేవిధంగా ఇప్పుడు పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సభ్యులను సస్పెండ్ చేయడం వల్ల భవిష్యత్ లో బిజెపి ప్రభుత్వం కూడా తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం సర్పంచ్ బానోత్ శారద, మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్.కె ఖదీర్, సిపిఐమండల కార్యదర్శి అనంతనేని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, నాయకులు పొడియం అనిల్, సదర్ లాల్, వలబోజు మురళీకృష్ణ, మేకల అంజిబాబు, మోసిన్, రాజెష్, భూక్యా కాళిదాస్ పాల్గొన్నారు.



# సేంద్రియ ఎరువుల ద్వారా పండించే పంటలపై అవగాహన

గంభీరావుపేట డిసెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రసాయన శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. వాణి సౌజన్యంతో సేంద్రీయ వ్యవసాయ క్షేత్ర పర్యటన లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని నారాయణపూర్ గ్రామం లోని రైతు మోతే శ్రీహరి వ్యవసాయ క్షేత్రంలో సేంద్రియ ఎరువులతో పండే పంటలను జిజ్ఞాస ప్రాజెక్టులో భాగంగా కళాశాల విద్యార్థిని విద్యార్థులు సందర్శించి, సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని, సేంద్రియ ఎరువుల ద్వారా పండించే పంటలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ వ్యవసాయ క్షేత్ర పర్యటనలో జంతు శాస్త్ర విభాగ్యపకులు డాక్టర్ కె. వి. బిక్షమయ్య , నారాయణపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.



# చౌడూర్ కషర్ పనులు ఆపివేయాలి జిల్లా కలెక్టర్కు వినతి పత్రం అందజేత


మహబూబ్ నగర్ జిల్లా, వాయిస్ టుడే : నవాబ్ పేట మండలం పరిధిలోని చౌడూర్ గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్లు తొలగించాలి అని ఆ గ్రామ రైతులు ప్రజలు జిల్లా అదనపు కలెక్టర్ మోహన్ రావు కు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 352,353,354, సర్వే నంబర్ చౌడూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ ద్వారా చుట్టూ ఉన్న రైతులకు జీవరాశులకు గ్రామ ప్రజలకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడితుందని ప్రాణహాని ఉందని అన్నారు.దీంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం సంబంధించిన అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గ్రామ ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే ఎన్ ఓ సీ ఎలా ఇస్తారని కొందరు నాయకులు అధికారులు తమ సమస్యలను పట్టించుకోవడం లేదని తెలిపారు.క్రషర్ మిషన్ తొలగించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు.భారీ ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి


నవాబుపేట వాయిస్ టుడే : మహబూబ్ నగర్ జిల్లా నవాబుపేట మండలం పురుగుల మందు తాగి ఓవ్యక్తి మృతి చెందిన ఘటన కామారం గ్రామంలో చోటుచేసుకుంది. ఏ ఎస్ఐ వి.ఆనంద్ తెలిపిన వివరాల ప్రకారం. కామారం గ్రామానికి చెందిన చిలుకల సూర్యనారాయణ(65) సోమవారం రోజు తన భార్య చిలుకల నాగమణి తో గొడవపడి ఇంట్లో ఉన్న తోట కోసం తెచ్చిన పురుగుల మందు త్రాగి కిందపడిపోగా ఆమె వెంటనే మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎస్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం రోజు అందాల 12:30 నిమిషాలకు మృతి చెందాడు. మృతుడి బార్య చిలుకల నాగమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏ ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

## సినిమా వాయిస్

# సంక్రాంతి సంబరాలకు శ్రీకారం చుట్టిన సలార్



సాహెూ, రాధే శ్యామ్, ఆడిపురుష్" మూడు చిత్రాలు నిరాశ పరిచాయి. రాజమౌళి సినిమా చేశాక ఇప్పట్లో హిట్ పడడం కష్టమే అన్నారు. కొందరు "స్వాము"లయితే ప్రభాస్ కి ఇక ఎప్పటికి హిట్ రాదు అని జోస్యం సైతం చెప్పేశారు. ముందు విడుదల చేసిన ట్రైలర్ చూసి, ప్రభాస్ ఫ్యాన్స్ కూడా... రాజమౌళి సెంటిమెంట్, వేణు స్వామి జోస్యం నిజం అవుతాయేమోనని భయపడ్డారు కూడా. కానీ... వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ... సలార్ సంచలనం సృష్టిస్తోంది. తొలుత కొంత మిశ్రమ స్పందన వ్యక్తం అయినప్పటికీ... ఓవరాల్ గా సినిమా కమర్షియల్ గా పెద్ద హిట్టని డిక్లేర్ చేసేశారు. కాబట్టి "సలార్ 2" మరింత హైప్ రావడం ఖాయం. తొలి భాగంలో దొర్లిన తప్పులను సరిచేసి, మలి భాగాన్ని ప్రశాంత్ నీల్ మరింత పెద్ద హిట్ చేస్తాడని అందరూ ఫిక్స్ అయిపోయారు. నాగ్ అశ్విన్ సినిమా ఎలాగూ ఉండనే ఉంది. ఇది కూడా రెండు భాగాలు అంటున్నారు. తర్వాత సందీప్ వంగా సినిమా స్టార్ట్ అవుతుంది. మధ్యలో ఆట విడుపుగా వచ్చే మారుతి సినిమా ప్రభాస్ ను సరికొత్త కోణంలో చూపిస్తుంది. ఇవి కాకుండా ఎందరో ప్రముఖ దర్శకులు ప్రభాస్ తో సినిమా చేసే అవకాశం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు!!



ఈ ఏడాది 'పఠాన్', 'జవాన్' చిత్రాలతో రూ. వెయ్యికోట్ల విజయాలను తన ఖాతాలో వేసుకున్నారు బాలీవుడ్ కింగ్ఖాన్ షారూఖ్ ఖాన్. 'డంకీ' చిత్రంతో ముచ్చ

## ఈ సినిమా నా కోసం

టగా మూడో విజయాన్ని అందుకోవడానికి ఆయన ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఈ చిత్రం చక్కటి ప్రేక్షకాధరణతో కొనసాగుతోంది. షారూఖ్ చిత్రాలు సాధిస్తున్న వసూళ్లు, అపజయం ఎరుగని దర్శకుడిగా పేరున్న రాజ్కుమార్ హిరాణి ఈ చిత్రాన్ని తెరకెక్కించడం వల్ల 'డంకీ'పైన అంచనాలు పెరిగాయి. ఈ సినిమా కూడా సూపర్హిట్ అవుతుందా?, 'డంకీ' రూ. వెయ్యి కోట్ల వసూళ్లను అందుకుంటుందా అని ట్రేడ్ వర్గాలు ఆసక్తిగా చూస్తున్నాయి. అయితే షారూఖ్ మాత్రం 'డంకీ' సినిమాను తానసలు వసూళ్ల కోణంలో ఎప్పుడూ చూడలేదన్నారు. ఇది తన మనసుకు నచ్చిన చిత్రమని చెప్పారు. 'జవాన్', 'పఠాన్' చిత్రాలు ప్రేక్షకుల కోసం చేసిన సినిమాలు అన్నారు. 'డంకీ' మాత్రం తన కోసం చేసిన చిత్రమని పేర్కొన్నారు. ఇది యాక్షన్ చిత్రం కాదు, కామెడీ ఎంటర్టైనర్ అయినా ప్రేక్షకులకు నచ్చిందని షారూఖ్ చెప్పారు.



## రాజకీయ ఘటనల 'యాత్ర-2'

దివంగత ముఖ్యమంత్రి వై.యస్.రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర ఆధారంగా మమ్ముట్టి ప్రధాన పాత్రలో రూపొందించిన 'యాత్ర' చిత్రం చక్కటి ప్రేక్షకాదరణ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సినిమాకు కొనసాగింపుగా ఏపీ ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి జీవితంలో జరిగిన కీలక రాజకీయ సంఘటనలను ఆవిష్కరిస్తూ 'యాత్ర-2' చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. మహి వి రాఘవ్ దర్శకుడు. వై.యస్.జగన్మోహన్ రెడ్డి పాత్రలో తమిళ నటుడు జీవా కనిపించనున్నారు. ఇటీవల స్పెషల్ పోస్టర్ను విడుదల చేశారు. వై.యస్.జగన్ ప్రజానాయకుడిగా ఎదిగిన వైనాన్ని ఈ సినిమాలో ఆవిష్కరిస్తున్నామని, ఫిబ్రవరి 8న విడుదల చేయబోతున్నామని మేకర్స్ తెలిపారు.

## సాహసాలు చేయాల్సొచ్చింది..

'నాలో గతంలో చూడని చాలా కోణాలు 'ఫైటర్' సినిమాలో చూస్తారు. దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ ఆలోచనా విధానం అద్భుతం. అతను సృష్టించిన పాత్రలు ఆడియన్స్ హృదయాల్లో నిలిచిపోతాయి' అంటున్నది బాలీవుడ్ భామ దీపికా పదుకొణే. హృతిక్రోషన్తో కలిసి ఆమె నటించిన చిత్రం 'ఫైటర్'. వచ్చేనెల 25న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా ఇందులోని తన పాత్ర గురించి దీపిక పదుకొణే మాట్లాడింది.



'ఇది వీరోచిత ప్రేమగాథ. ఇందులో కథ రీత్యా సాహసాలు చేయాల్సొచ్చింది. ప్రాణాలమీదకు తెచ్చుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. టీమ్ ఎంతో శ్రద్ధతో తగిన జాగ్రత్తలూ తీసుకోవడంతో ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా బయటకు రాగలిగాం. ఎయిర్బేస్లో నిజమైన సుఖోయ్, భారతీయ యుద్ధ విమానాలతో సన్నివేశాలు చిత్రీకరించడం జరిగింది. ఈ సినిమా రషెస్ చూశాను. రొమాంచితంగా అనిపించింది. దర్శకుడు అద్భుతంగా తీశాడు. ఇందులో హృతిక్తో ఓ బీచ్ సాంగ్ చేశాను. ఆ పాటను మోస్ట్ రొమాంటిక్గా చిత్రీకరించాడు దర్శకుడు సిద్దార్థ్. ఒక్కమాటలో చెప్పాలంటే సినిమా చూస్తున్నప్పుడు హాలీవుడ్ సినిమా చూస్తున్న అనుభూతి' అంటూ చెప్పుకొచ్చింది దీపిక.



## ఎన్టీఆర్ అరుదైన ఘనత

అగ్రహీరో ఎన్టీఆర్ 'ఆర్ఆర్ఆర్'తో గ్లోబల్స్టార్గా అవతరించాడు. తాజాగా ఆయన మరో ఘనతను కూడా సొంతం చేసుకున్నాడు. ఆసియాలో 2023 టాప్ 50లో నిలిచిన నటుల జాబితాను 'ఏషియన్ వీక్లీ' ప్రకటించింది. అందులో 25వ స్థానాన్ని దక్కించుకున్నాడు. ఈ జాబితాలో షారుక్ఖాన్ ప్రథమ స్థానంలో నిలవగా, పలువురు బాలీవుడ్ నటులు కూడా ఇందులో చోటు దక్కించుకున్నారు. అయితే, తెలుగు సినిమా నుంచి ఈ జాబితాలో స్థానం సంపాదించుకున్న ఏకైక నటుడు ఎన్టీఆర్ మాత్రమే. 'ఈస్టర్న్ ఐ 2023' పేరిట ఈ జాబితాను విడుదల చేశారు. దీనితోపాటుగా అమెరికన్ మ్యాగజైన్ 'వెరైటీ' ఇటీవల ప్రకటించిన 500మంది అత్యంత ప్రతిభాశీలుర జాబితాలో తారక్, రాజమౌళీలకు చోటు దక్కడం విశేషం. ఇక సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం తారక్ 'దేవర' సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో జాన్వీకపూర్ కథానాయిక. సైఫ్ ఆలీఖాన్ ప్రతినాయకునిగా నటిస్తున్నారు. కొసరాజు హరికృష్ణ నిర్మిస్తున్న ఈ ఫ్రాంచైజ్లో తొలిభాగం ఏప్రిల్ 5న విడుదల కానుంది.